


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 183 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 9 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :183 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 9 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్...

# నేనే అంబాసిడర్‌గా ఉంటా

- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- అమరావతిలో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ



**పెన్ పవర్ డెస్క్:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శు భాకాంక్షలు తెలిపారు.

సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు."మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు.

ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు.

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది,

మిగతా 2లో



## ఇళ్లలోంచి బయటికి రావొద్దు...

## ఇరాన్ ప్రజలకు అమెరికా హెచ్చరిక

- జనావాసాల మధ్య నుంచే క్షిపణుల ప్రయోగిస్తున్న ఇరాన్ సైన్యం
- ఇళ్ల నుంచి బయటకు రావొద్దంటూ ఇరాన్ పౌరులకు అమెరికా సూచన
- పౌరులను ఇరాన్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపణ
- ఇప్పటికే స్వదేశానికి చేరిన 32 వేల మంది అమెరికన్లు
- సైనిక చర్యలు జరిగే చోట భద్రతకు గ్యారంటీ లేదన్న అమెరికా

మిగతా 2లో



## చంద్రబాబు సమక్షంలో సెర్ప్, మెప్మా 36 కీలక ఒప్పందాలు

- వేర్వేరు సంస్థలతో మెప్మా, సెర్ప్ ఒప్పందాలు
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీతో ఒప్పందం
- చంద్రబాబు సమక్షంలో 36 కీలక ఒప్పందాలు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వేర్వేరు సంస్థలతో పట్టణ ప్రాంతాల పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) పలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. సముద్రపు నాచుతో ఉత్పత్తుల తయారీకి 500 మంది మహిళలకు శిక్షణ ఇచ్చేలా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీతో ఒప్పందం కుదిరింది.రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా వివిధ సంస్థలతో సెర్ప్, మెప్మా ఒప్పందాలు చేసుకున్నాయి. చంద్రబాబునాయుడు సమక్షంలో 36 కీలక ఒప్పందాలు చేసుకున్నాయి.

**కుదిరిన ఒప్పందాలు ఇవీ**

పట్టణ ప్రాంతాల్లో 260 ఎగ్ కార్ట్స్ సహా మహిళలతో మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు

మిగతా 2లో



## కాంగ్రెస్ నిర్ణయంతో ఇరాన్‌తో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి

- అటామిక్ ఎనర్జీ ఏజెన్సీలో ఇరాన్‌కు వ్యతిరేకంగా నాటి యూపీఏ ఓటు వేసిందన్న రామచందర్ రావు
- యూపీఏ ఆరోజు తీసుకున్న నిర్ణయం ఇరుదేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసిందని ఆగ్రహం
- గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టీకరణ
- ఇంధనం, గ్యాస్ నిల్వలు మన వద్ద ఉన్నాయని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**2005లో యూపీఏ ప్రభుత్వం ఇంటర్నేష నల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు వేసిందని, దీనితో 2012లో మనకు ఇరాన్ ఆయిల్ సరఫరా నిలిపివేసింది

మిగతా 2లో

## శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి... అమెరికా ముందే హెచ్చరించిందా?

- వెంటనే నౌకను వదిలిపెట్టి వెళ్లాలని అమెరికా హెచ్చరించినట్లు వార్తలు
- నౌకలోని ఓ సిబ్బంది తన తండ్రికి ఫోన్ చేసి వెల్లడించడంతో వెలుగులోకి..
- కమాండర్ ఆదేశాలను ధిక్కరించి లైఫ్ బోట్లను ఆశ్రయించిన కొంతమంది నావికులు

శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనాపై దాడికి ముందు అమెరికా హెచ్చరికలు జారీ చేసిందా? అంటే అవుననే అంటున్నారు. గత నెలలో విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు వచ్చిన ఇరాన్ యుద్ధ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా జలాంతర్గామి దాడి చేసి ముంచివేసింది. అయితే దాడికి ముందు నౌకలోని సిబ్బందిని అమెరికా హెచ్చరించినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో





## న్యూయార్క్ మేయర్ మమ్దానీ ఇంటి వద్ద బాంబుల కలకలం...

# ఆరుగురి అరెస్ట్

- న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం
- నిరసనల్లో స్క్రూలు, బోల్టులతో నింపిన పేలుడు పదార్థాల వినియోగం
- మమ్దానీ ఇంటిపై దాడికి యత్నం.. ఆరుగురు ఆందోళనకారుల అరెస్ట్
- ఆందోళన సమయానికి ఇంట్లో లేని మేయర్ దంపతులు
- ఘటనను ఇస్లామోఫోబిక్ చర్యగా ఖండించిన మేయర్ కార్యాలయం

మిగతా 2లో



## నారీశక్తి వట్టిమాటే... మోదీ, చంద్రబాబుపై షర్మిల ఫైర్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను మోసం చేశాయన్న షర్మిల
- సూపర్ సిక్స్ హామీలతో చంద్రబాబు నయవంచనకు పాల్పడ్డారని ఆరోపణ
- మహాశక్తి, తల్లికి వందనం పథకాలతో లక్షల మందికి అన్యాయం జరిగిందని విమర్శ
- దేశంలో మహిళలకు భద్రత కరువైందంటూ కేంద్ర ప్రభుత్వంపై ఫైర్
- గ్యాస్, విద్యుత్ ఛార్జీల భారంతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజం

మిగతా 2లో

## జేడీయూలో అధికారికంగా చేరిన నితీశ్ కుమార్ తనయుడు

- పాట్నాలోని పార్టీ కార్యాలయంలో నిశాంత్ కుమార్ ను ఘనంగా ఆహ్వానించిన సీనియర్ నేతలు
- తండ్రి మార్గదర్శకత్వంలోనే బీహార్ అభివృద్ధికి పనిచేస్తానని నిశాంత్ వెల్లడి
- త్వరలో చంపారన్ నుంచి రాజకీయ పర్యటనలు ప్రారంభించే అవకాశం

మిగతా 2లో



## ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరిని ఈ సంఘటన కలిచివేసింది



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పట్ల బెంగాల్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్న మాధవ్
- సంతాల్ కాన్ఫరెన్స్‌లో సరైన ప్రోటోకాల్ పాటించలేదని ఆవేదన
- రాజ్యాంగ పదవిని గౌరవించలేదంటూ టీఎంసీపై మండిపాటు
- గిరిజన బిడ్డను అవమానించడం దేశానికే అవమానమని వ్యాఖ్య
- పశ్చిమ బెంగాల్‌లో అరాచక పాలన సాగుతోందని ఆగ్రహం

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# చంద్రబాబు సమక్షంలో సెర్ప్, మెప్మా 36 కీలక ఒప్పందాలు

కోసం నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీతో ఒప్పందం చేసుకున్న మెప్మా.

ఎస్‌హెచ్‌జీ సంఘాల మహిళలు తీసుకునే రుణాలపై డేటా డ్రివెన్ క్రెడిట్ అసెస్మెంట్ మోడల్స్ తయారీ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో ఒప్పందం.
- మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్, ఆధునిక రీటైల్ కియోస్కుల ఏర్పాటు కోసం రీకనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- మహిళా మైక్రో ఎంటర్ ప్రైజెస్‌లకు ఆహారపదార్థాల కోసం యంత్రపరికరాలను అందించేందుకు కూలెక్స్ ఇండస్ట్రీస్‌తో ఒప్పందం.
- స్వయం ఏపీ ఎంటర్ ప్రైజ్ ఏర్పాటు, మార్కెటింగ్ లింకేజ్ కోసం నిర్మాణ్ ఆర్గనైజేషన్‌తో కుదిరిన ఒప్పందం.
- అరకు కాఫీ, చాయ్ రాస్తా లాంటి అవుట్ లెట్స్ ఏర్పాటు కోసం ఎస్‌హెచ్ జీ మహిళలకు ఆర్థిక సహకారం కోసం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం.
- ఎస్‌హెచ్ జీ మహిళల కుటుంబాల ఇళ్లనిర్మాణానికి ఆర్థిక సహకారం అందించేలా ఈజీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- తిరుపతి క్యాంటీన్ల నిర్వహణ కోసం స్వయం సహాయ సంఘాల మహిళలకు ఆర్థిక సహకారం అందించేలా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుతో ఒప్పందం.
- మిల్లెట్లతో తయారైన పదార్థాల రీటైల్ అవుట్ లెట్‌ల ఏర్పాటు కోసం 9 నట్జ్ మిల్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- మహిళా సంఘాలు ఎంఎస్‌ఎంఈలను ఏర్పాటు చేసుకునేలా డిజిటల్ డీపీఆర్‌లు సిద్ధం చేసుకునేలా సహకారం కోసం ఫిన్ వోయిస్ ఓపెన్ బిజినెస్ సొల్యూషన్స్‌తో ఒప్పందం.
- సౌందర్య ఉత్పత్తుల్లో వినియోగించే సముద్రపు నాచు సాగులో స్వయం సహాయ సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చేలా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీతో ఒప్పందం.
- సీవీడ్ కల్చర్‌లో మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల తయారీ కోసం సీఎస్ఐఆర్‌తోనూ కీలకమైన ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- ఎస్‌హెచ్‌జీ మహిళలకు సీవీడ్ ఉత్పత్తులు, విలువ జోడింపు, శిక్షణ కోసం కేరళకు చెందిన అమృత విశ్వ విద్యాపీఠంతో ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- వెలుగు 2.0 ద్వారా ఎస్‌హెచ్‌జీ పారిశ్రామిక వేత్తలను బలోపేతం చేసేలా శిక్షణ, ప్రొఫైలింగ్, మార్కెట్ స్కేల్ అప్ కోసం ఎక్స్ఎల్ఆర్ఐ సంస్థతో ఒప్పందం.
- పొదుపు చేసిన మొత్తాలను వ్యాపారాలుగా మార్చేందుకు అవసరమైన సహకారం కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో సెర్ప్ ఒప్పందం.
- సర్క్యులర్ ఎకానమీ మోడల్ ద్వారా చేనేత వస్త్రాల జాబ్ వర్క్‌ను విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ అంశాల్లో ఆప్కో మాజిక్ వీవ్స్‌తో ఒప్పందం.
- మహిళా ఎఫ్‌పీఓల బలోపేతం, మార్కెట్ లింకేజి, సహా వివిధ అంశాలపై సహకారం కోసం ఐఐఎం విశాఖపట్నంతో ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- దేశీయ పౌల్ట్రీ ఉత్పత్తులు, ప్రకృతి సేద్యం ల్యాండ్ స్కేప్ లాంటి అంశాల్లో సహకారం కోసం వాసన్‌తో ఒప్పందం.
- లైవ్ స్టాక్ వ్యాల్యూ చైన్స్, ఎఫ్‌పీఓలకు సాంకేతిక మద్ధతు అందించేందుకు హైఫెర్ ఇంటర్నేషనల్‌తో కుదిరిన ఒప్పందం.
- ఎఫ్‌పీఓ సర్టిఫికేషన్, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించే అంశాలకు మద్దతు ఇచ్చేలా విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్‌తో ఒప్పందం.
- మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సహా , క్రెడిట్ రెడీనెస్ కోసం కాల్గుడి డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- మహిళా ఎఫ్‌పీఓలకు ప్రోత్సాహం, ఉత్తరాంధ్రలోని గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి కోసం బాపూజీ రూరల్ ఎన్ లైట్మెంట్ డెవలప్మెంట్ సొసైటీతో ఒప్పందం.
- మహిళా రైతులు, ఎఫ్‌పీఓలుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సలహాలను ఇచ్చేందుకు డిజిటల్ గ్రీన్ ట్రస్ట్‌తో ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- స్వయం సహాయ మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ ఆడిట్స్, కెపాసిటీ బిల్డింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ అంశాల్లో హకారం కోసం ఫుడ్ సేఫ్టీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో ఒప్పందం.
- ఎస్‌హెచ్‌జీల ఆధ్వర్యంలో నడిచే చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సహకారం హ్యాండ్లూమ్ క్లస్టర్ డెవలప్మెంట్ కోసం ఇండియన్ ఎంపోరియంతో ఒప్పందం.
- మహిళా సంఘాల సంస్థలు ఉత్పత్తి చేసిన హ్యాండ్లూమ్ వస్త్రాల ఎగుమతి, మార్కెటింగ్ లింకేజ్ కోసం ఎంబ్యోమ్ కన్సల్టింగ్ సర్వీసెస్‌తో ఒప్పందం.
- మిల్లెట్ క్లస్టర్ల అభివృద్ధి, బ్రాండింగ్ లాంటి అంశాల్లో యాక్సెస్ లైవ్లీ హుడ్స్ కన్సల్టింగ్ ఇండియా లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- ఎస్‌హెచ్‌జీ సంస్థలు ఉత్పత్తి చేసిన సుగంధ ద్రవ్యాలు, పచ్చళ్ల తయారీ ఇతర ప్రాసెసింగ్ కోసం నిఎంఎస్ఎంఈతో ఒప్పందం.
- స్వయం సహాయ మహిళా సంఘాలకు గ్రామీణ సంస్థల ఏర్పాటు , స్కిల్ డెవలప్మెంట్ లాంటి అంశాల కోసం సెంచూరియన్ యూనివర్సిటి ఆఫ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ తో ఒప్పందం చేసుకున్న మెప్మా.
- 800కు పైగా ఎస్‌హెచ్‌జీలు చాయ్ రస్తా, కాఫీ అవుట్ లెట్‌లను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు వీలుగా చాయ్ రాస్తా ఆస్పిరేషనల్ ఫుడ్స్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్న మెప్మా.
- 20 వేల తిరుపతి క్యాంటీన్ అవుట్ లెట్స్‌ను స్వయం సహాయ సంఘాల మహిళలు ఏర్పాటు చేసేలా సారా ప్రాజెక్ట్స్- తిరుపతి క్యాంటీన్స్ సంస్థతో ఒప్పందం.
- కమ్యూనిటీ హెల్త్ ప్రొఫైలింగ్, ఎస్ హెచ్ జీ మహిళల కుటుంబాలకు హెల్త్ స్క్రీనింగ్ కోసం స్వస్తి ది హెల్త్ కేటలిస్ట్ సంస్థతో ఒప్పందం.
- మొబైల్ డెసెర్ట్ తయారీ ఈవీ వాహనాల నిర్వహణ కోసం ద థిక్ షేక్ ఫ్యాక్టరీ లిమిటెడ్‌తో ఒప్పందం.
- గ్రామీణ మహిళా పారిశ్రామిక వేత్తలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం డిజిటల్ స్టోర్ ఫ్రంట్ ద్వారా మార్కెటింగ్ చేసుకునేందుకు సహకారం అందించేలా ఫ్లిప్ కార్ట్‌తో ఒప్పందం.
- ఎస్‌హెచ్ జీ క్లస్టర్ డెవలప్మెంట్, శిక్షణ, పరిశ్రమలకు ప్రోత్సాహం తదితర అంశాల్లో సాయం అందించేలా ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా తో ఒప్పందం.
- వస్త్రాల తయారీ, శిక్షణ, అరకు కాఫీ ఆన్ వీల్స్ లాంటి వాటిలో సహకారం కోసం ఏపి ఐటీసీఓ సంస్థతో ఒప్పందం.
- స్వయం సహాయ సంఘాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన, శిక్షణ, సహకారం కోసం మొత్తం 36 సంస్థలతో మెప్మా, సెర్ప్ ఒప్పందాలు.
- ఆర్థిక, వ్యవసాయ, సీవీడ్, హ్యాండ్లూమ్, ఫుడ్ సర్వీస్, హెల్త్, డిజిటల్, ఎంఎస్ఎంఈ, నైపుణ్య కల్పన తదితర రంగాల్లో కుదిరిన ఒప్పందాలు.
- వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమంలో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసేలా వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్న ప్రభుత్వం.

# మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్... నేనే అంబాసిడర్‌గా ఉంటా

మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు. తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు," అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే (అనిత) ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు.ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు వద్దు' అన్నాను. కానీ ఇప్పుడు 'ఒక బిడ్డ వద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు' అని చెబుతున్నాను. రాష్ట్రంలో జననాల రేటు 1.5కి పడిపోయింది. ఇది ప్రమాదకరం. అందుకే పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు అవసరమైతే మూడు పడకగదుల ఇల్లు, అదనపు రేషన్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని నూతన విధానాన్ని ప్రకటించారు.

# ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరిని ఈ సంఘటన కలిచివేసింది

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పట్ల మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని, ఇది తీవ్ర ఆక్షేపణీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరిని ఈ సంఘటన కలిచివేసిందని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ సంతాల్ కాన్ఫరెన్స్ సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన ఆదివారం ఒక ప్రకటనలో స్పందించారు.సంతాల్ సమాజం గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేందుకు నిర్వహించిన ఈ అంతర్జాతీయ సదస్సులో.. అదే సామాజిక వర్గానికి చెందిన రాష్ట్రపతికి సరైన ప్రాధాన్యత దక్కకపోవడం విచారకరమని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ప్రోటోకాల్ పాటించడంలో, అధికారుల సమన్వయంలో మమతా సర్కార్ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అక్కడి పరిపాలనలోని అరాచక ధోరణిని బయటపెడుతోందని విమర్శించారు.దేశ పౌరుల రాజ్యాంగ హక్కులను కాలరాయడమే కాకుండా, ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి గౌరవాన్ని కూడా కాపాడలేని స్థితిలో బెంగాల్ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. గిరిజన సోదర సోదరీమణులు ఎంతో ఆత్మీయంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతిని అవమానించడం అంటే.. అది దేశాన్ని అవమానించడమేనని మాధవ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను గౌరవించే ప్రతి ఒక్కరూ ఈ ఘటనను నిరసిస్తున్నారని, ఇలాంటి చర్యలే టీఎంసీ ప్రభుత్వ పతనాన్ని సూచిస్తున్నాయని పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు.

# జేడీయూలో అధికారికంగా చేరిన నితీశ్ కుమార్ తనయుడు

బీహార్ రాజకీయాల్లో ఆదివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆదివారం మధ్యాహ్నం పట్నాలోని జేడీయూ కేంద్ర కార్యాలయంలో ఆయన అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి లలన్ సింగ్, మంత్రులు విజయ్ కుమార్ చౌదరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు ఉమేశ్ సింగ్ కుష్వాహ తదితర సీనియర్ నేతలు హాజరయ్యారు.పార్టీలో చేరిన సందర్భంగా సంజయ్ కుమార్ ఝా.. నిశాంత్‌కు పార్టీ టోపీ, జ్ఞాపికను అందించగా, కేంద్ర మంత్రి లలన్ సింగ్ సంప్రదాయ తలపాగా చుట్టి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం సీనియర్ నేతల కాళ్లకు నమస్కరించి నిశాంత్ ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... తన తండ్రి మార్గదర్శకత్వంలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు. "ఈరోజు నేను పార్టీలో చేరడానికి వచ్చాను. మా నాన్న రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది ఆయన నిర్ణయం. ఆయన సూచనల మేరకు బీహార్ కోసం మేం పనిచేస్తాం" అని పేర్కొన్నారు. నితీశ్ కుమార్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళతానని చెప్పారు. కార్యకర్తలు పార్టీపై ఇదే ఉత్సాహం, నమ్మకం కొనసాగించాలని కోరారు.కాగా, నిశాంత్ కుమార్ త్వరలోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మమేకమవుతారని జేడీయూ ఎమ్మెల్సీ నీరజ్ కుమార్ తెలిపారు. చంపారన్ ప్రాంతం నుంచి ఆయన తన రాజకీయ యాత్రను ప్రారంభించే అవకాశముందని పార్టీ వర్గాల సమాచారం. గతంలో నితీశ్ కుమార్ కూడా తన రాజకీయ యాత్రలను అక్కడి నుంచే మొదలుపెట్టేవారు. రాబోయే రోజుల్లో పార్టీ సంస్థాగత బలోపేతంలో నిశాంత్ కీలక పాత్ర పోషిస్తారని, పార్టీ అప్పగించే ఏ బాధ్యతనైనా చిత్తశుద్ధితో నిర్వహిస్తారని జేడీయూ వర్గాలు భావిస్తున్నాయి.

# న్యూయార్క్ మేయర్ మమ్దానీ ఇంటి వద్ద బాంబుల కలకలం... ఆరుగురి అరెస్ట్

న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ నివాసం వెలుపల శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. 'యాంటీ ముస్లిం' నిరసన ప్రదర్శనలో ఆందోళనకారులు స్క్రూలు, బోల్టులతో నింపిన 'స్మోకింగ్ ప్రొజెక్టైల్స్' (పొగ వచ్చే పేలుడు వస్తువులు) విసరడం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.రైట్ వింగ్ యాక్టివిస్ట్ జేక్ లాంగ్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. సుమారు 20 మంది మద్దతుదారులు అక్కడ చేరగా.. వారికి వ్యతిరేకంగా 100 మందికి పైగా కౌంటర్ ప్రొటెస్టర్లు నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం పెరిగి ఘర్షణకు దారితీసింది. లాంగ్ మద్దతుదారులు పెప్పర్ స్ప్రే చల్లడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఇరువర్గాలు గుడ్లు విసురుకుంటూ, పిడిగుద్దులతో దాడులు చేసుకున్నాయి.
ఈ గొడవలో ఓ వ్యక్తి పొగలు వెదజల్లే రెండు వస్తువులను జనం మధ్యలోకి విసిరాడు. అవి ఈస్ట్ 87వ వీధిలో పడి మంటలు రావడంతో జనం భయంతో పరుగులు తీశారు. ఇవి టేపుతో చుట్టిన జాడీలని, అందులో నట్లు, బోల్టులు, స్క్రూలు నింపి ఉన్నాయని, అలాగే ఫ్యూజ్ కూడా అమర్చారని పోలీస్ కమిషనర్ జెస్సికా టిష్ తెలిపారు. బాంబ్ స్క్వాడ్ బృందాలు వీటిని పరిశీలిస్తున్నాయి.ఘటన జరిగిన సమయంలో మేయర్ మమ్దానీ, ఆయన భార్య ఇంట్లో లేరని పోలీసులు స్పష్టం చేశారు. ఈ దాడిని మేయర్ ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. ఇది ముస్లిం వ్యతిరేక చర్య అని, అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. పేలుడు వస్తువులు విసిరిన 18 ఏళ్ల ఎమిర్ బాలాట్, అతనికి సహకరించిన 19 ఏళ్ల ఇబ్రహీం నిక్, పెప్పర్ స్ప్రే చల్లిన ఇయాన్ మెక్‌గిన్నిస్‌తో పాటు మొత్తం ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఉద్రిక్తత కొనసాగుతోంది.

# శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి... అమెరికా ముందే హెచ్చరించిందా?

- మొదటి పేజీ తరువాయి

వెంటనే నౌకను వదిలిపెట్టి వెళ్లాలని ఇరాన్ యుద్ధ నౌక కమాండర్‌ను రెండుసార్లు ఆదేశించినట్లు తెలుస్తోంది. జలాంతర్గామి దాడికి కొన్ని నిమిషాల ముందు నౌకలోని ఓ సిబ్బంది తన తండ్రికి ఫోన్ ద్వారా తెలియజేసినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. మార్చి 4న జలాంతర్గామి నుంచి హెచ్చరికలు వచ్చాయని, సిబ్బంది ఖాళీ చేసి వెళ్లిపోవాలని సూచన చేశారని తెలుస్తోంది. అయితే యుద్ధ నౌక కమాండర్ మాత్రం అందుకు ససేమీరా అన్నారు. దీనితో సిబ్బందిలోని కొంతమంది కమాండర్‌తో వాదనకు దిగినట్లు తెలుస్తోంది. కొంతమంది కమాండర్ ఆదేశాలను ధిక్కరించి లైఫ్ బోట్ల ద్వారా ప్రాణాలతో బయటపడ్డారని తెలుస్తోంది. అమెరికా జలాంతర్గామి నుంచి హెచ్చరికలు వచ్చాయని తెలిపిన నౌక సిబ్బంది ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది.

## ఇళ్లలోంచి బయటికి రావొద్దు...

ఇరాన్ పౌరులకు అమెరికా సైన్యం ఆదివారం కీలక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్ సైన్యం జనావాసాల మధ్య నుంచే డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిస్తున్నందున ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. ఈ వ్యూహం వల్ల లక్షలాది మంది సామాన్యుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, దాడులు తీవ్రమవుతున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది.అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్ కామ్) ప్రకారం.. ఇరాన్ మిలటరీ డెజ్ ఫుల్, ఇస్ఫహాన్, షిరాజ్ వంటి రద్దీగా ఉండే నగరాల నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తోంది. ఇలాంటి ప్రాంతాలను సైనిక అవసరాలకు వాడటం వల్ల అంతర్జాతీయ చట్టాల ప్రకారం అవి రక్షణ హోదాను కోల్పోతాయని, ప్రతీకార దాడులకు గురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇరాన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అమాయక ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోందని సెంట్ కామ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ ఆరోపించారు. ఇరాన్ తమ పొరుగు దేశాల్లోని పౌర విమానాశ్రయాలు, హోటళ్లపై కూడా విచక్షణారహితంగా దాడులు చేస్తోందన్నారు.తాము పౌరులకు హాని కలగకుండా సాధ్యమైనంత వరకు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అయితే ఇరాన్ సైనిక స్థావరాలుగా వాడుకుంటున్న ప్రాంతాల్లో భద్రతకు గ్యారంటీ ఇవ్వలేమని అమెరికా స్పష్టం చేసింది. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ వందల కొద్దీ క్షిపణులను ప్రయోగించినప్పటికీ, తమ ప్రతిఘటనతో ఆ వేగం తగ్గిందని పేర్కొంది.మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో మధ్యప్రాచ్యం నుంచి అమెరికన్లను సురక్షితంగా తరలించే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు 32,000 మందికి పైగా అమెరికన్లు క్షేమంగా స్వదేశానికి చేరుకున్నారని అసిస్టెంట్ సెక్రటరీ డైలాన్ జాన్సన్ తెలిపారు. ఒమన్, కువైట్, సౌదీ అరేబియా, యూఏఈ తదితర దేశాల నుంచి ప్రత్యేక విమానాల ద్వారా తరలింపు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## నారీశక్తి వట్టిమాటే... మోదీ, చంద్రబాబుపై షర్మిల ఫైర్

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళల భద్రత, సంక్షేమం విషయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆమె ఆరోపించారు. ఆకర్షణీయమైన పథకాలతో మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన మూడు హామీలను విస్మరించి నయవంచనకు పాల్పడిందని షర్మిల విమర్శించారు. 'మహాశక్తి' పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని చెప్పి 1.80 లక్షల మందిని, 'తల్లికి వందనం' కింద 20 లక్షల మంది తల్లులను మోసం చేశారని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల హామీతో 1.18 లక్షల డ్వాక్రా మహిళలను వంచించారని అన్నారు. ఇంటికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒకటి మాత్రమే ఇచ్చారని, ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచి వంటింటిపై భారం మోపారని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వంపై కూడా షర్మిల విమర్శలు చేశారు. దేశంలో గంటకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతుంటే 'నారీశక్తి వందన్' ఎక్కడుందని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం మహిళలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను విస్మరించి, వారిని అర్ధరాత్రి అరెస్టు చేయించి అవమానించారని దుయ్యబట్టారు. రెండేళ్ల పాలనలో కుటుంబాలపై రూ.15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపిన కూటమి ప్రభుత్వం, మహిళలను ఉద్ధరించామని చెప్పుకోవడానికి సిగ్గుపడాలని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దివంగత వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు గ్యాస్ ధరల భారాన్ని ప్రభుత్వమే మోసేదని ఆమె గుర్తుచేశారు.

## కాంగ్రెస్ నిర్ణయంతో ఇరాన్‌తో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. యూపీఏ ప్రభుత్వం ఆరోజు తీసుకున్న నిర్ణయం భారత్, ఇరాన్ సంబంధాలను దెబ్బతీసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి అనుకూలంగా మాట్లాడకపోయినా పర్వాలేదు కానీ ప్రజల్లో భయాందోళనలు కలిగించే తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.గతంలో ఇరాన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్, ఇప్పుడు ఇరాన్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నట్లు నటిస్తూ, భారతదేశంలో చమురు కొరత ఉందని తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. యూపీఏ హయాంలో కేవలం 16 దేశాల నుంచి మాత్రమే చమురు దిగుమతి చేసుకునే వారమని, నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చాక ఆ సంఖ్య 40 దేశాలకు పెరిగిందని అన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలపై ఎటువంటి ప్రభావం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.దేశంలో తగినంత ఇంధనం, గ్యాస్ స్టాక్ ఉందని రామచందర్ రావు తెలిపారు. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆందోళన కలిగించే అబద్ధపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. చైనాతో రహస్య ఒప్పందాలు చేసింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు.తెలంగాణలో ఖజానా ఖాళీ అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం కథలు చెబుతున్నారని, కానీ అదే ప్రజల ధనంతో ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. కేరళలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని తెలిపారు. తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.

## మహిళలను శక్తివంతులుగా చేయడమే

# కూటమి లక్ష్యం

- సంక్షేమ పథకాలలో మహిళలకే అగ్ర పీఠం
- కందుకూరులో త్వరలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు
- త్వరలో పారిశ్రామిక హబ్ గా కందుకూరు
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- కందుకూరులో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, మార్చి 8:**

మహిళలను అన్ని రంగాలలో శక్తివంతులుగా తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని జడ్పీ బాలుర హైస్కూల్ లో ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు సదా గౌరవనీయులు, పురుషులతో సమానంగా ప్రతిభ కనబరుస్తూ అన్నిరంగాలలో దూసుకు వెళుతున్నారు అని అన్నారు. మహిళలు స్వయం శక్తివంతులుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తోంది అని అన్నారు. మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడటంతో పాటు, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకువచ్చిన డ్వాక్రా గ్రూపుల వ్యవస్థ రాష్ట్ర మహిళల దిశను మార్చేసింది అని అన్నారు. మహిళల వంటకష్టాలు చూడలేక దీపం పథకాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి ఆయన అని అన్నారు. చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం, స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవన్నీ ఈ ప్రభుత్వంలో మహిళలకోసం అందిస్తున్న పథకాలు అని అన్నారు. ఆడబిడ్డల చదువుల కోసం ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, పేదింటి ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకాలు కొత్తగా అమల్లోకి వచ్చాయి అని అన్నారు. ఆడబిడ్డల సంక్షేమం కోసం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించింది ఎక్కువగా మహిళలే. డ్వాక్రా సంఘాలు మరింత బలోపేతం కావాలి అని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కాబోతోంది. యువతులు, మహిళలకు ప్రాధాన్యత ఉంటుంది అని అన్నారు. త్వరలో వివోఏలకు సెల్ ఫోన్లు, ఏపీఎంలకు ల్యాప్ టాప్ లు ఇవ్వబోతున్నారు అని అన్నారు. 18 సంవత్సరాల లోపు యువతులకు వివాహాలు చేయవద్దు అని అన్నారు. వారిని చక్కగా చదువుకోనివ్వండి. కందుకూరు నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా మారబోతోంది. త్వరలో వేల సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయి అని అన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ దేశంలోని ఐఏఎస్ లలో 40 శాతం మంది మహిళలు ఉన్నారని తెలిపారు. మన రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు పనితీరుకు దేశంలోనే గుర్తింపు ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అందిపుచ్చుకొని, మహిళలు మరింత బలమైన శక్తిగా ఎదగాలని సబ్ కలెక్టర్ ఆకాంక్షించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ ఇంద్రాణి తదితరులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా 1683 స్వయం సహాయక సంఘాలకు, 238 కోట్ల రుణాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన మహిళా మణులను ఘనంగా సత్కరించడంతోపాటు, మెమెంటోలు అందజేశారు. వేడుకలకు హాజరైన మహిళలందరికీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఉచితంగా భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, మెప్మా సీఎంఎం ఫణికుమారి, మెడికల్ ఆఫీసర్ బ్యూలా గ్రేస్, సమైక్య అధ్యక్షురాలు, ఏపిఎంలు, వివోఏలు, ఆర్పీలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

## రెండు నెలల్లో కొరిశపాడు

# రిజర్వాయర్ పనులు పూర్తి

### *10 వేల ఎకరాలకు సాగునీరు: కలెక్టర్ రాజాబాబు*

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్) పెన్ పవర్, మార్చి 8**

ప్రకాశం జిల్లా, కొరిశపాడు మండలం, కొరిశపాడు రిజర్వాయర్ నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న పనులను, నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని రానున్న రెండు, మూడు నెలల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన కొరిశపాడు రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానిక రైతులతో పాటు అధికారులతో చర్చించారు. ప్రాజెక్ట్స్ ఎస్.ఈ అబూత్ అలీం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి రిజర్వాయర్ స్థితిగతులను కలెక్టర్‌కు వివరించారు. గుండ్లకమ్మ నది నుంచి 1.33 టీఎంసీల నీటిని ఎత్తిపోతల ద్వారా ఈ రిజర్వాయర్‌కు తరలించేందుకు ఎదురవుతున్న అడ్డంకులన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



**రూ.35 కోట్లతో పనుల్లో వేగం**

ప్రభుత్వం తొలి విడత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు కోసం రూ.35 కోట్లను కేటాయించడంతో పనుల్లో మరింత వేగం పెరగనుంది. ఇప్పటికే ఎత్తిపోతల, పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయని, రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులు మాత్రమే కొంతమేర మిగిలి ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఇటీవల ముఖ్యమంత్రి వద్ద జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలోనూ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సైతం ఈ పనులను సత్వరమే పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన పెండింగ్ పనులు ముగించి, రిజర్వాయర్ కింద ఉన్న సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టుకు త్వరలోనే సాగునీరు అందిస్తామని కలెక్టర్ రాజాబాబు ప్రకటించారు. ఈ పర్యటనలో కొరిశపాడు ఎంపీడీవో ఆర్.రాజ్యలక్ష్మి, తహసీల్దార్ జి.వి. సుబ్బారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు

# రూ.1000 కోట్ల సాయం

### 103 మందికి చెక్కులు అందజేసిన మంత్రి గొట్టిపాటి

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్) పెన్ పవర్, మార్చి 8**





ఆపదలో ఉన్న పేదల ప్రాణాలను కాపాడటంలో ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా పనిచేస్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఈ నిధి ద్వారా నిరుపేదలకు రూ.1,000 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించినట్లు ఆయన వెల్లడించారు. సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 103 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, మరో 15 మందికి అత్యవసర వైద్య చికిత్సకు సంబంధించిన పత్రాలను (ఎల్‌ఓసీ) అందజేశారు. బడుగు, బలహీన వర్గాల ఆరోగ్య భద్రతతో పాటు, రాష్ట్రంలో వైద్య, విద్యా రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా కేకు కట్ చేసి అక్కడికి విచ్చేసిన మహిళలకు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన కొనియాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి వారి ఉన్నతికి కృషి చేసిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని ఆయన గుర్తుచేశారు. మహిళల సాధికారత, విద్యా, ఉపాధి అవకాశాల పెంపుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత

- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి
- ఘనంగా జరిగిన జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 08**

మహిళల భద్రతకు, వారి ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఒంగోలు నగరంలోని బృందావనం కల్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో నడిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పలు సంక్షేమ పథకాలను కూడా ఈ దిశగానే అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వలన మహిళలకు అత్యంత సురక్షితమైన నగరముగా విశాఖపట్నం నిలిచిందన్నారు. 14 ఏళు పైబడిన బాలికలకు హెచ్. పి.వి. వ్యాక్సిన్ వేయించాలని మహిళలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ఆలంబనగా చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఎంపీ మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. రాజకీయంగానూ ముందడుగు వేసేలా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సాధికారత కోసం వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేయర్ మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధి, సమాజ అభవృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళల ఆరోగ్యానికి భద్రతను ఇస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో స్త్రీ పాత్రను, నిర్వహిస్తున్న బాధ్యతలను కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో వివిధ రంగాలలో విజయం సాధించిన మహిళలు ఈ కార్యక్రమంలో తమ అనుభవాలను పంచుకున్నారు. మంత్రి, ఇతర అతిథుల చేతుల మీదగా వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వివిధ పథకాల కింద మెప్మా మహిళలకు రూ.18.60 కోట్లు, డిఆర్డిఏ మహిళలకు రూ.314.61 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.67.28 కోట్ల విలువైన బ్యాంకు చెక్కులను ఆర్థిక రుణం కోసం అందించారు. ఈ ప్రాంగణంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ స్టాల్ ను కలెక్టర్ ప్రారంభించి అర్హురాలైన బాలికకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ వేయించారు. మెప్మా, ఐసిడిఎస్, పోలీస్, డిఆర్డిఏ, ఏపీఎంఐపీ, బ్యాంకింగ్, పరిశ్రమలు, ఏపీఎస్ ఆర్టీసీ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఇతర అతిథులు వీక్షించారు. ఆయా శాఖల ద్వారా అందిస్తున్న పథకాల ప్రయోజనాలను అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. రాయితీ ద్వారా మంజూరైన ఒక ట్రాక్టర్, మూడు ఆటోలను ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు మంత్రి, కలెక్టర్, ఎంపీ అందించారు. ఈ వేడుకలలో డీఆర్వో బి.చిన ఓబులేసు, డిఆర్డిఏ పిడి నారాయణ, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఎస్.డీ.సి. కళావతి, ఎల్.డి.ఎం. రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. అర్జున్ నాయక్, ఐసిడిఎస్ పి.డి. నాగమణి, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి, పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ వరలక్ష్మి, డీఎస్ఓ పద్మశ్రీ, ఒంగోలు డి.ఎస్.పి. రాయపాటి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కవిత, ఒంగోలు ఏఎంసి చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజం అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**ఏరియా వైద్యశాల పర్యవేక్షకులు సతీమణి షేక్ సల్మా ఆదం,గైనకాలజిస్ట్ డాక్టర్ జయమ్మ**



**గిద్దలూరు, పెన్ పవర్ మార్చి 8:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గర్ల్స్ హైస్కూల్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల పర్యవేక్షకులు సతీమణి షేక్ సల్మా ఆదం,గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల గైనకాలజిస్ట్ డాక్టర్ జయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కుటుంబ నిర్మాణం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు సమాన హక్కులు,గౌరవం, అవకాశాలు కల్పించేందుకు కేంద్రంలో,రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని వారు వివరించారు.మహిళల ఆర్థిక స్వావలంబన,విద్యా అభివృద్ధి , భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.మహిళలు విద్య, ఉపాధి,రాజకీయ రంగాల్లో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి మరింతగా తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు.మహిళల శక్తి దేశ అభివృద్ధికి ప్రధాన బలమని,మహిళల సాధికారతే దేశ పురోగతికి మార్గమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ఉపాధ్యాయులు,స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోటారు సైకిల్ అదుపు తప్పి వ్యక్తి మృతి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

గిద్దలూరు మండలం కృష్ణం శెట్టిపల్లి గ్రామ సమీపం లో భీమలింగేశ్వర స్వామి గుడి వద్ద ద్విచక్ర వాహన పై వెళుతున్న జెర్రీ పిచ్చయ్య అనే వ్యక్తి వస్తూ అదుపుతప్పి రోడ్డు మార్జిన్ వైపు గల రాయిని ఢీకొట్టడం తో కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి జెర్రీ పెద్ద పిచ్చయ్య అలియాస్ అనోక్ గా, కృష్ణ శెట్టిపల్లి గ్రామం కు చెందిన వ్యక్తిగా గుర్తించారు గిద్దలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న పోలా నాగభూషణ్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

శాంతి వనం పి జి ఎన్ ఎఫ్ సంయుక్తంగా మార్కాపురం లో ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమంలో ఉత్తమ ప్రధానో పాధ్యాయ అవార్డ్ గిద్దలూరు ఎంఈఓ 2 పోలా.నాగ భూషణ రెడ్డి. అందుకున్నారు. ఈయన జిల్లా పరిషత్ బ్బాలికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉన్నారు. విద్యా రంగం లో నాగభూషణం రెడ్డి చేసిన కృషికి ఈ ఉత్తమ అవార్డు లభించింది. ఉత్తమ అవార్డు అందుకున్న నగభూషన్ రెడ్డి ని పలువురు రాజకీయనాయకులు , అధికారులు అభిమానులు అభినందించారు.




# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకం

**పురణకాలం నుంచి సహనానికి ప్రతీకగా మహిళలు నిలిచారు**

**భారత చరిత్రలో ఝాన్సీరాణి ధైర్య సహసలకు ప్రతీక**

**సహాయ బిసి సంక్షేమాధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

మహిళలు మన కుటుంబాల బలం , మన సంస్కృతి రక్షకులు, సమాజానికి మార్గదర్శకుల ని సహాయ బిసి సంక్షేమాధికారి దమ్మాల హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఆ శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా హరి ప్రసాద్ మాటాడుతూ కుటుంభం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు విశేష ప్రతిభాకాంబరుస్తున్నారని, మహిళలు ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చ సాధిస్తుందన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవింప బడతారో అక్కడ సకల దేవత నివాసం ఉంటారని, సమాజం సుభీక్షంగా ఉటుందన్నారు , అసలు సృష్టికి మూలం అమ్మ యని, అమ్మ లేకుంటే మనకు జన్మే లేదని, ఎలాంటి స్వార్ధం ఆశించకుండా కల్మషం లేని మనస్సుతో ప్రేమించేది అమ్మేయని ఆ అమ్మే మహిళా మూర్తియని పేర్కొన్నారు వేదం ప్రకారం విద్యను అభ్యసించటమే కాకుండా విద్యను భోధించటంలో మహిళలకు సమాన గౌరవం ఉందన్నారు పురాణ కాలంలో సీతమ్మ వారి ధర్మం సహనానికి ప్రతీకగా నిలిచారన్నారు. తార, మండో దారి జ్ఞానం నీతి ధర్మ బుద్ధికి ప్రతీకలని, వేద కాలంలో గార్గి, మైత్రేయి లోపాముద్ర తత్వచింతనలో గొప్పస్తానం పొందారని, భారతదేశ చరిత్రలో ఝాన్సీరాణి, లక్ష్మీబాయ్ ధైర్య సహసాలు , సరోజిని నాయుడు, డొక్కాసీతమ్మ, తదితరులు ఎందరో ఉన్నారనిపేర్కొన్నారు మహిళలు ఎదిగితే కుటుంభం ఎదుగుతుందని,



కుటుంభం ఎదిగితే సంవజం అభివృద్ధి చెందుతుందని , ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని విద్య, వైద్యం రాజకీయాలు, సైనికబి,క్రీడలు, అంతరిక్షం ఇలా ప్రతిరంగంలోను తమ ప్రతిభను నిరూపించుకున్నారని, అనేక సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కొని విజయాలను సాధించారని, స్త్రీలను గౌరవించడం అంటే మాన సంస్కృతిని గౌరవించడమం అన్నారు . మహిళలకు ప్రసాద్ మహిళా దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బిసి సంక్షేమ శాఖలో పనిచేస్తున్న



మహిళా ఉద్యోగుల ను ఘనంగా దుశ్శాలువ పూల మాల జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి గౌరవించారు, ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు, క్లాస్4 ఉద్యోగులు , ఔట్ సోర్స్ ఉద్యోగులు కాంట్రాక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నారాయణస్వామికి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 8**


జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరొందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారికి ఆదివారం ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నారాయణస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవదర్శనం పొందారు. అభిషేక సమయంలో దేవస్థానం పరిసరాలు మంత్రోచ్చారణలతో మార్మోగాయి. అర్చకులు స్వామివారికి సంప్రదాయ ప్రకారం అభిషేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరించారు అనంతరం గోపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గోశాల వద్ద గోవును పవిత్రంగా అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేశారు. తదుపరి దేవస్థానం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వడ్లమాని నాగమూర్తి

**శాంతివనం ఫౌండేషన్ - ప్రకాశం గ్లోబల్ ఎన్ ఆర్ ఐ ఫోరం ఆధ్వర్యంలో ఘన సత్కారం**

**పెద్దదోర్నాల పెన్ పవర్ మార్చి 8**

మార్కాపురం శాంతివనం ఫౌండేషన్ మరియు ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుండి 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఆదివారం మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న వడ్లమాని నాగమూర్తి ఉత్తమ ఉపాధ్యాయుడి ఎంపిక చేసి జ్ఞాపిక, ప్రశంసా పత్రం, విలువైన పుస్తకాలు మరియు ఒక చక్కని మొక్కను అందజేసి ఘనంగా సత్కరించారు. మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మామిళ్లపల్లి శ్రీనివాసుల రెడ్డి, శాంతివనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంచికంటి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం ట్రస్ట్ సభ్యురాలు తేళ్ల అరుణ చేతుల మీదుగా నాగమూర్తి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శ్యాం ప్రసన్నతాంజలి, సీనియర్స్ ఉపాధ్యాయులు జి.విజయ మాణిక్యం, ఎస్. అనసూయ దేవి, స్టాఫ్ సెక్రటరీ షేక్. రహమత్, టి. వెంకట శివ, షేక్ .అబ్దుల్ సలాం, డి. పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె. శిరీష రాణి, పి.రామా



నాయక్ , హెచ్.రామా నాయక్, షేక్. మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె. ఆవులయ్య, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రమాదేవి, కె. ప్రసాద్ ఆర్ట్ ఎం. అనిత వర్క్ ఎడ్యుకేషన్ సయ్యద్ నాయిబ్ రసూల్ ఐ.టి, టి.నరేష్ అగ్రికల్చర్ యం.కార్తీక్ ఎలక్ట్రానిక్, ఉపాధ్యాయేతర సిబ్బంది బి. సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి. సౌమ్య , జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు నాగమూర్తి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మదర్ తెరిసా జాతీయ సేవ పురస్కారం అందుకున్న ముత్తుముల ఎల్లారెడ్డి



**మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో ముత్తుముల ఎల్లారెడ్డికి ఉత్తమ సేవ అవార్డు అందజేసిన ముఖ్య అతిథులు.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 8**

కొమరోలు మండలం బాదినేని పల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డికి మదర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం లభించింది .ముత్తుముల ఎల్లారెడ్డి చేస్తున్న సమాజ సేవలను గుర్తించిన గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్కాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్లారెడ్డికి మదర్ తెరిసా జాతీయ సేవ పురస్కారం అందించి అభినందించారు .ఆదివారం మార్కాపురంలోని గోల్డ్ సత్యనారాయణ కళ్యాణమండపం లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టిముక్కల చెన్నకేశవులు అధ్యక్షత వహించగా, హైదరాబాదు సిటీ సివిల్ కోర్ట్ సూపరిటెంట్ డాక్టర్ పి వి పి అంజనీ కుమార్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్ నారాయణరెడ్డి ,సంఘ సేవకులు ముల్లంగి నాగిరెడ్డి, రాధాకోట హ్యూమన్ రైట్స్, టీచర్ రైటర్ యాక్టర్ గుంటుముక్కల గోవిందు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ముత్తుముల ఎల్లారెడ్డికి ఉత్తమ మదర్ సేవ జాతీయ పురస్కారం అందించి అభినందించారు .అనంతరం ఎల్లారెడ్డి మాట్లాడుతూ తాను చేస్తున్న ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను సోషల్ మీడియా ల ద్వారా గుర్తించి తనకు అవార్డు అందజేసిన జి చెన్నకేశవులకు ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో వివిధ జిల్లాలు రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు. ముత్తుముల ఎల్లారెడ్డికి మదర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం లభించడం పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,ఆయన సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి ,సంజీవరెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ హసీనా తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు సంఘ సేవ సంస్కర్తలు విద్యావేత్తలు బాదినేనిపల్లి గ్రామ పెద్దలు అభినందించారు.

# ప్రతి మహిళ ఆర్థిక పురోగతి సాధించాలి




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

సమాజంలోని ప్రతి మహిళ సామాజిక ఆర్థిక పురోగతి సాధించాలని గిద్దలూరు బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన మహిళలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు సృష్టికి మూలం మహిళ అని అలాంటి మహిళను గౌరవించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు మహిళలు అన్ని రంగాల్లో అద్భుతాలు సాధించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు అద్భుతాలు సృష్టించాలన్నారు మహిళల సంక్షేమం భద్రత కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు సృష్టికి మూలమైన మహిళను ప్రేమించి గౌరవించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుపుతూ ఆకాశమే హద్దుగా వారి ప్రగతికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

# నారాయణస్వామి సన్నిధిలో మన్నేపల్లి రవికుమార్

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 8**

జిల్లాలో ప్రసిద్ధి గాంచిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ, మన్నేపల్లి నవీన్ ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ, మన్నేపల్లి నవీన్ కూడా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని నారాయణస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు కూడా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

గిద్దలూరు పట్టణంలోనీ చీతిరాల కళ్యాణ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి 7 ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ముఖ్యమైన శక్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాలలో మహిళలు ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. మన దేశంలో వివాహ బంధానికి ఉన్న విలువ ప్రపంచం లో ఎక్కడ లేదు అని అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కడ ఒక్క మహిళ అధ్యక్షులు గా లేరని ఒక్క మన భారత దేశంలో తప్ప ఒకప్పుడు మహిళ అంటే వంట ఇంటికే పరిమితం అన్నారు కానీ నేడు అలా లేదు మన రాష్ట్రంలో స్వేచ్ఛ, సమానత్వం స్వర్గీయ నందమూరి తారక రామారావు సమానత్వాన్ని ఇచ్చారని, 1983 వ సంవత్సరం లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని ఆదిలోనే కాదు సమాజంలో అన్ని రంగాల్లో ముందు ఉండాలని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళా సభ్యురాలు అభివృద్ధి కి ఈ సంపాదన కుటుంబం లో వారికి ప్రత్యేక గుర్తింపు గౌరవం కలిగించిందని మన ముఖ్య మంత్రి, చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలు, గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలు ఇంకా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు మహిళల సాధికారతకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. అనంతరం నియోజకవర్గం స్థాయిలో పేరు గౌరవం తెచ్చిన మహిళలలు అయిన రచనలో, కవితలో జాతీయ స్థాయిలో పేరు గౌరవం తెచ్చిన రైల్వే ఉద్యోగి షేక్ . షకీలా, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ బోనేని రవణమ్మ, మార్క్ అసెంబ్లీలో మాట్లాడిన నక్కా రమ్యా, అవయవ లోపం ఉన్నత స్థాయి కి ఎదగడానికి అడ్డుకాదు అని నిరూపించి తన రెండు కళ్లు కనిపించకపోయినా గ్రేడ్ -2 లో ఉద్యోగం సాధించి నేడుఅర్ధవీడు హెచ్ ఎమ్, ఎమ్ ఈ యోగ గా విధులు నిర్వహిస్తున్న సుజాత ని ఎమ్మెల్యే ప్రత్యేకం గా శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. చివరగా నియోజకవర్గం మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల, మెప్మా మహిళా సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిద్దలూరు అటవీ అధికారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



**గిద్దలూరు పెన్ పవర్ , మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్ప్రింగ్ బోర్డు స్కూలు ప్రిన్సిపాల్ జాడి శ్వేత , పాఠశాల సిబ్బంది స్థానిక ప్రముఖులు గిద్దలూరు అటవీశాఖ అధికారిని నిషా కుమారి ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన అటవీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి నిషా కుమారి , సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్ప్రింగ్ బోర్డు ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ విద్య, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళల శక్తి, సహనం, నాయకత్వం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ నిషకుమారి లాగ తన సామర్థ్యాన్ని నమ్ముకుని ముందుకు సాగితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని తమ జీవితాల్లో పురోగతి సాధించాలన్నారు.

## స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 8**

రేగులచెలక పంచాయతీ పరిధిలో ప్రజల నివాస ప్రాంత సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు కలివెల థామస్ అన్నారు ఆదివారం రేగులచిలక సిపిఎం పార్టీ శాఖా సమావేశం థామస్ అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ రేగులచెలక ఎస్సీ ఎస్టి బీసీ కాలనీలలో మురుగు కాలవలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మురుగు కాలవలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎస్సీ కాలనీలో అందరికి నీటిసరఫరా జరగటంలేదని కాలనీలో ఇంకో బోరు ఏర్పాటు చేయాలన్నారు దళితుల స్మశానం లో చెట్లు తొలగించి ఆప్రాంతంలో వరద నీరు నిల్వకుండా చూడాలన్నారు. పంచాయితీలో ఉండే ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలన్నారు. ఈ సమావేశం లో సిపిఎం జిల్లా నాయకులు యు. వెంకటేశ్వర్లు, పిడతల రాజు, బోయిన ఆశీర్వాదం, గండి ప్రభాకర్, యారవ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

## మహోన్నతమైన వ్యక్తులు మహిళమూర్తులే

**ఎపి అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మరెడ్డి శ్రీనివాసులు, టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు**






**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 8**

మహిళగా కుటుంభ బాధ్యతలు నిర్వహిస్తూ సమాజంలో అనేక రంగాలలో రాణిస్తున్న మహోన్నత మైన వ్యక్తులు మహిళ మూర్తులేనని ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మరెడ్డి శ్రీనివాసులు, టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబులు అన్నారుఅంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బాబు జాగ్జీవన్ రాం ఆడిటోరియం లొ జరిగిన కార్యక్రమంలొ వారు పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా నేడు రాజకీయ రంగంలో రాణిస్తున్నారంటే తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన మహిళ రిజర్వేషన్ అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధి కి పెద్ద పీఠ వేశారని, వెలుగు డ్వాక్రా గ్రూపుల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించిందని, కుట్టు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లను పంపిణి చేశామన్నారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని, విద్యా, ఉద్యోగ రంగాలలో విప్లవత్మాక మార్పులు తెస్తు, విజయాలు సాధిస్తున్నారని, ప్రభుత్వం కూడా మహిళలకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. అనంతరం మహిళ అధికారులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలొ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున వేగినాటి శ్రీనివాస్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి,కందుల నారాయణ రెడ్డి,ముస్లీం మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్, డ్వాక్రా, మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళల ఉపాధి హక్కుల కోసం పోరాడుదాం

**పాలిటెక్నిక్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ కృష్ణప్రియ**




**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు మార్చి 08**

ఎన్నో పోరాటాలు త్యాగాలతో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం మార్చి 8 ఉద్భవించిందని,మహిళలు పోరాడకుండా ఏ ఒక్క హక్కు సాధించబడలేదని చేసిన చట్టాల్ని కూడా అమలు చేయించుకోవాల్సిన దుస్థితి ఈ దేశంలో కొనసాగుతుందని ఈ స్థితిలో మహిళల హక్కులకై పోరాడాల్సిన కర్తవ్యం ఉందని పాలిటెక్నిక్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ కృష్ణప్రియ పిలుపునిచ్చారు. ప్రగతి శీల మహిళా సంఘం (పీ వో డబ్ల్యూ) ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఒంగోలు లోని మాదాల నారాయణస్వామి భవన్లో శ్రామిక మహిళా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.భారతి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ప్రగతి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ శ్రామిక మహిళాదినాన్ని శ్రామిక మహిళల ఉపాధి పై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ ఉపాధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి,దాని స్థానంలో పివిజీ రాంజీ పథకం తీసుకురావడంలో కుట్ర దాగి ఉందని,దీనికి కేటాయించాల్సిన నిధులు లో కోత విధిస్తున్నారని విమర్శించారు. పని హక్కు వలన మహాత్మా గాంధీ జాతి గ్రామీణ పథకం వలన దళితులు, ఆదివాసీలు, మహిళలు ఎక్కువ ప్రయోజనం పొందారని,ప్రభుత్వం తీసుకున్న ఈ వైఖరితో వారంతా ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వి.మంజుల మాట్లాడుతూ కార్పొరేట్లకు కారు చౌకగా శ్రమను దారా దత్తం చేయడానికి ప్రభుత్వం కుట్ర పూనుకుందని అన్నారు. ఈ సదస్సు ముందు ప్రగతిశీల మహిళా సంఘం ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన ఒంగోలు అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ప్రకాశం భవనం పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా శర్మ కాలేజీ దేవుడు చెరువు వరకు చేరుకున్నారు. ఈ సదస్సులో మహిళలని చైతన్య పరిచే గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ పద్మ,సుశీల,సంపూర్ణ కోటేశ్వరమ్మ, వేణి, అమ్మాజీ, సుశీల, అరుణ, మానస, భారతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: షేక్ రజియా

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 8**

సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి రాణించాలని యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి షేక్ రజియా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో సి.ఎస్.పురం, పామూరు మండల శాఖల సహకారంతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షేక్ రజియా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, రాజకీయాలు, క్రీడలు వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళల సాధికారతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, కుటుంబ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు విద్య, వైద్య రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా కీలక బాధ్యతలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినీ లను సన్మానించారు ఈ కార్యక్రమములో మహిళా ఉపాధ్యాయులు బివి లక్ష్మి, జి పార్వతి, షేక్ మేరీషా, ధనలక్ష్మి, పద్మావతి, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ జె వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




## జగనన్న పాలనలోనే మహిళల భద్రత, అభివృద్ధి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 8**

యావత్ రాష్ట్ర మహిళ లోకం అన్న అని పిలుచుకునే జగనన్న పాలనలోనే మహిళలకు భద్రత ఉందని, మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించారని వైస్సార్సీపీ మహిళ నాయకురాళ్లు అన్నారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో,ఆదివారం ప్రపంచ మహిళదినోత్సవాన్ని పార్టీ కార్యాలయంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కల్పించేందుకు దిశ చట్టం అమలు చేసారని,మహిళ పోలీస్ వ్యవస్థ ను ఏర్పాటు చేసారని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు విరివిగా డ్వాక్రా రుణాలు, అమ్మవడి,వడ్డీలేని రుణాలు, ఇవ్వడమే కాక, మహిళల పేరిట జగనన్న కాలానిలో ఇంటి స్థలాలు ఇచ్చి మహిళ లోకాన్ని జగనన్న ప్రభుత్వం గౌరవించిందని అన్నారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసిన అత్యాచారాలు, చిన్నారులపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని అన్నారు. మహిళ సాధికారత సాదించాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని, అందరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం మహిళలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సరళ కుమారి, వైస్సార్సీపీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ ఉడుముల అరుణమ్మ, వైస్సార్సీపీ ఎస్టీ సెల్ విభాగం ఉపాధ్యక్షురాలు రామావత్ అరుణ బాయ్, మహిళా విభాగం జిల్లా సెక్రటరీ పొన్న వెంకట లక్ష్మి, ఎంపీటీసీ శారమ్మ, సర్పంచ్ పద్మవతి, సర్పంచ్ పి. మంజుల వివిధ హోదాలోని నాయకులు నాయకురాళ్లు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 08**

తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి సమక్షంలో వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండలం చిమట గ్రామానికి చెందిన 14 ఎస్సి కుటుంబాలను పసుపు కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి స్వామి ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి టిడిపిలో చేరుతున్నారని అన్నారు. దళితుల్ని లోక్ సభ, శాసనసభ స్పీకర్లుగా చేసిన ఘనత టీడీపీదే అని కొనియాడారు. దళితుల్ని చంపి డోర్ డెలివరీలు, శిరో ముండనాలు చేసిన నీచ చరిత్ర వైసీపీది అని దుయ్యబట్టారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యం అని, నేడు కూటమి 19 నెలల పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం అన్నారు. పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నామని మంత్రి అన్నారు.

## పొదిలిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**పొదిలి, పెన్ పవర్, మార్చి 8**

పొదిలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో మహిళల ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళలు శక్తివంతంగా ఎదిగినప్పుడే సమాజం కూడా ఆశించిన మేరకు అభివృద్ధి చెందుతుందని వారు స్పష్టం చేశారు. మహిళలకు ప్రతి రంగంలో కూడా సమాన అవకాశాలు కల్పించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ వెలిశెట్టి విజయ గౌరీ, జనసేన నాయకులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.

## అమరావతికి తరలి వెల్లిన మహిళలు

**పొదిలి, పెన్ పవర్, మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇక్కడి నుండి మహిళలు తరలి వెళ్లారు. ఆదివారం నాడు రాజధాని అమరావతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభకు మహిళలు తరలి వెళ్లారు. పొదిలి వెలుగు, డి ఆర్ డి ఏ ఏపీఎం కే గోపాలకృష్ణ సి సి లు రాజయ్య, దాసు తదితరులు మహిళలను ఆర్టీసీ బస్సు ద్వారా మహిళలను పంపించారు.



## మలినేనిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, మార్చి 8**

మలినేని లక్ష్మయ్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ సుశీలమ్మ , చైర్మన్ పెరుమాళ్ళు, డైరెక్టర్ ఎ.జి.కె. మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సాయి బాబు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, విజ్ఞానం తదితర అన్ని రంగాలలో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. యువతులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ స్వతంత్రంగా ఎదగాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతమైంది.

## బాలికల అక్షరాశ్యతను పెంచాలి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 8**

మహిళలు అన్ని రంగాల్లో గొప్పగా రాణిస్తున్నారని, నిరక్షరాస్యతను రూపుమాపి బాలికలలో అక్షరస్యను పెంచేందుకు మహిళలు కృషి చేయాలని యం ఈ ఓ, పి, ఆంజినేయులు అన్నారు.ఆదివారం స్థానిక జడ్పిహెచ్ఎస్ వైపాలెం స్కూల్ లొ యూటీయఫ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘణంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మండల యూటీ యఫ్ మహిళా కార్యదర్శి జె,రజిని అధ్యక్షతవహించారు . ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు హాజరై మహిళలు తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదని బాల్య వివాహాలను అరికట్టేందుకు చైతన్య స్ఫూర్తితో కృషి చేయాలన్నారు.యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పబ్బిశెట్టి రవికుమార్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ యేసనాయక్,డి. మల్లికార్జునరెడ్డి,ఏ. నాగయ్య టి.చెన్నయ్య యం వి హేమలత, టి. సుజాత,కె పద్మావతి దేవి, రహమ్మద్ బి,బాలి బాయ్,సోనీ బాయ్,సుమాంజలి, సక్రిబాయ్, లక్ష్మీ,పాల్గొన్నారు. అనంతరం సీనియర్ మహిళా ఉపాధ్యాయులకు మండల యుటిఎఫ్ శాఖ ఘనంగా సన్మానించారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయి - మాగుంట

### హైదరీ క్లబ్ లో ముగిసిన రాష్ట్రస్థాయి ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్స్ - విజేతలకు బహుమతులు ప్రదానం



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ మార్చి 08**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని వయసు కు సంబంధం లేకుండా ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని హైదరి క్లబ్ క్రీడా పోటీలకు క్రీడాకారులు వన్నెతెచ్చారని విజేతలతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నానని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక హైదరీ క్లబ్ లో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్స్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ ఈ పోటీల్లో అన్ని జిల్లాల నుంచి 40 నుండి 70 సంవత్సరాల వయసు కలిగిన వారిని టీములుగా ఏర్పాటు చేసి దాదాపు 40 మంది టీములు పోటీ పడగా ఫైనల్ లో ఐదు టీములు విజేత లు గెలుపొంది బహుమతులు అందుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. ఈ క్రీడా స్ఫూర్తితో ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని క్లబ్ కమిటీ సభ్యులను ఆయన కోరారు. ఈ బహుమతి ప్రధానంలో పి డి సి సి బ్యాంకు ఇన్చార్జి పర్సన్ కామేపల్లి సీతారామయ్య, డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ హాజరై విజేతలకు మాగుంటతో కలిసి బహుమతుండు ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్స్ కి టోర్నమెంట్ డైరెక్టర్ గా డాక్టర్ గుండవరపు రాఘవ నిర్వహణ బాధ్యత తీసుకొని విజయవంతంగా నిర్వహించారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమంలో క్లబ్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోశాధికారి జీ.వీ ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ ఈదుపల్లి గురునాథరావు, షేక్ మీరావాలి తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా మహిళా దినోత్సవం

## మహిళా సంఘాలకు రూ.286 కోట్ల చెక్కు అందజేత

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్) పెన్ పవర్, మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అద్దంకి పురపాలక సంఘ కార్యాలయంలో ఆదివారం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ స్థాయి ప్రత్యేకాధికారి బలామ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, పట్టణ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల ఆధ్వర్యంలో సుమారు 500 మంది మహిళలతో ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 30 మంది విశిష్ట మహిళలను ఘనంగా సన్మానించారు.

**1,707 సంఘాలకు భారీ ఆర్థిక సాయం**

ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాలు, అద్దంకి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మంజూరైన రూ.286 కోట్లను.. 1,707 స్వయం సహాయక సంఘాలకు చెక్కు రూపంలో అధికారులు అందించారు. అనంతరం కార్యక్రమానికి



విచ్చేసిన మహిళల కోసం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న మహిళా దినోత్సవ సభను ప్రత్యేకంగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపించారు. మహిళలందరికీ సామూహిక భోజన వసతి ఏర్పాటు చేసి వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు నాగినేని రామకృష్ణ, ఐదు మండలాల పరిషత్ అభివృద్ధి అధికారులు,



బాలల అభివృద్ధి పథక అధికారులు, సహాయ పథక నిర్వాహకులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, గ్రామ సంఘాల సహాయకులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల ప్రతినిధులు, వార్డు సభ్యులు, పురపాలక సంఘ కమిషనర్, పురపాలక సంఘ నిర్వాహకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, మార్చి 8**

పట్టణంలోని లెనిన్ నగర్ లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుదర్శి రావమ్మ అధ్యక్షతన ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు . ముందుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జెండాను పాకల జయమ్మ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విజయ మాట్లాడుతూ మహిళలు అణగదొక్కబడుతున్న దేశంలో మనం ఉన్నామని, వాటిని ఎదుర్కోవాలంటే మనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉండాలని ఆమె అన్నారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చామని పదేపదే చెబుతున్నారని అయితే మహిళలపై ఇంకా దాడులు ఎందుకు జరుగుతున్నాయని ఆమె ప్రశ్నించారు. చట్టాలను నామకే వాస్తు తీసుకొచ్చి వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచకుండా మహిళలపై దాడులు చేస్తున్న బడా బాబులను రక్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రతి రంగంలో ముందుంటున్నారని అయితే వారికి సమానంగా వేతనాలు ఇవ్వకుండా మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని ఆమె అన్నారు. మనకి రావాల్సిన హక్కులను మనం కాపాడుకునేందుకు మహిళలందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. మరో ముఖ్య అతిథి రైతు సంఘం నాయకులు కే వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతి పనిలో మహిళ ముందుంటుందని పంటలు పండించే రైతులలో ఎక్కువ శాతం మహిళలే ఉంటున్నారని వారు తలుచుకుంటే దేశ ఆర్థిక స్థితిగతులను సైతం మార్చగలిగిన శక్తి మహిళలకు ఉందని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ రైతు మహిళా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మహిళలకు ఉపాధి కలిగించడంలో కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేసిందని అయితే దేశ ప్రధాని నరేంద్ర మోడీ దానిని విచ్ఛిన్నం చేస్తూ రాంజీ ఉపాధి హామీ పేరు మార్చి పేదలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. రాత్రి వేళల్లో కూడా మహిళల చేత పనులు చేపించే విధంగా పథకాలను తీసుకొస్తున్నారని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుదర్శి ప్రవంతి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు రావులకొల్లు లక్ష్మి, సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి, వై ఆనందమోహన్, సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు వలేటి కల్పన, మెండా శైలజ, బెల్లంకొండ జ్యోతి, లింగా బత్తిన మాధురి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, మార్చి 8**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం నాడు కనిగిరి మండలంలోని పునుగోడు గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల అవగాహన కల్పించడంతోపాటు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మనోజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సాయి కృష్ణ, ప్రమోద్ తోపాటు బిజెపి నాయకులు జేవి నారాయణ, రమణయ్య, కృష్ణారావు, సయ్యద్ ఖాదర్ భాష , టి శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి సన్ షైన్ స్కూల్ విద్యార్థికి మ్యాథ్స్ మొదటి స్థానం




**పొదిలి , పెన్ పవర్, మార్చి 8**

స్థానిక సన్ షైన్ హై స్కూల్ కు చెందిన విద్యార్థి మాథ్స్ లెవెల్ లో జరిగిన పోటీలో మొదటి స్థానం సాధించా డు. హైదరాబాదులో జరిగిన నేషనల్ లెవెల్ వేదిక్ మ్యాచ్ లెవెల్ లో జరిగిన కాంపిటేషన్ లో సన్ షైన్ హై స్కూల్ విద్యార్థి శృం జయ మొదటి స్థానాన్ని సాధించాడు. ఈ సందర్భంగా అక్కడి నిర్వహకులు విద్యార్థికి 5000 రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రం తో పాటు షీల్డ్ ను అందజేశారు. మొదటి స్థానాన్ని దక్కించుకున్న తమ హై స్కూల్ విద్యార్థికి యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## యూ.టీ.ఎఫ్ గిద్దలూరు డివిజన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

గిద్దలూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గిద్దలూరు యూ.టీ. ఎఫ్ ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరైన మహిళా ఉపాధ్యాయినీలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వి.మాధవి దేవి అధ్యక్షత వహించారు. మాధవి దేవి మాట్లాడుతూ మహిళలు సాధికారిత సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారీతకు అనేక చట్టాలు చేస్తున్న అమలులో నిర్వీర్యం అవుతున్నాయన్నారు. మహిళల అక్షరాశ్యత 70 శాతం ఉండగా పురుషులు అక్షరాశ్యత 85 శాతం ఇక్కడే సమానత్వం లోపించిందన్నారు.లింగ వివక్ష, సమాన పనికి సమాన వేతనం, మహిళలపై హింస, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు తగ్గలేదన్నారు.దేశంలో అన్ని ఆలయాల్లోకి స్త్రీ లకు ప్రవేశం లేదు. కొందరు ముస్లిం మహిళలకు దర్గాలలోకి వెళ్లి ప్రార్ధన చేసే హక్కు లేదు, పార్సి మహిళలలు వర్ణాంతర వివాహం చేసుకుంటే వాళ్ళ దేవుడైయినా అగ్ని దేవుని ఆలయం లోకి వెళ్ళడానికి లేదు. ఎక్కడ సమానత్వం అన్నారు. అనంతరం ఆటలల్లో గెలుపొందిన ఉపాధ్యాయినీలకు బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయినికి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. త్వరలో పదవి విరమణ చేయనున్న ఉపాధ్యాయినీలకు



ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల సంఘ బాధ్యతలు వి.రంగ సుధా, పి.నాగమణి,వై.జయప్రద, రంగమ్మ, ఆర్.శ్రీదేవి, బి.అనురాధ, బెనజీర్, యస్. జయప్రద,విజయ తదితర ఉపాధ్యాయినీలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర శర్మ ,రాష్ట్ర కౌన్సిలర్ పి. రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి యం. పిచ్చయ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, సిపిఎస్ కన్వీనర్ ఆవుల రాజు, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్ర రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రఘురాం, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మురలీధర్ రెడ్డి, హరి ప్రసాద్ జయ చంద్రా రెడ్డి, ఈ.వెంకటేశ్వర్లు, మస్తాన్, హకీం, జీవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది మహిళా ఉపాధ్యాయినీలు పాల్గొని జయప్రదం చేశారని జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తెలియజేశారు.

## బిజెపి యువ మోర్చా కమిటీలో పలువురికి కీలక పదవులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 8**

భారతీయ జనతా పార్టీ జిల్లా యువమోర్చా కమిటీలో పలు కీలక పదవులకు స్థానిక నాయకులను నియమించడం పట్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా బొగ్గవరపు నవీన్, ప్రధాన కార్యదర్శిగా మల్లెల గోమ్స్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తాళ్లపల్లి మాల్యాద్రిని నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా నూతనంగా పదవులు పొందిన వారు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి ఈ పదవులు అప్పగించిన బిజెపి రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకులకు, అలాగే కనిగిరి నియోజకవర్గ బిజెపి నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువతను మరింతగా సమీకరించి బలమైన సంస్థాగత నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, అదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. యువమోర్చా ద్వారా యువతలో జాతీయ భావన పెంపొందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు తమ వంతు పాత్ర పోషిస్తామని చెప్పారు.జిల్లాలో బిజెపి పార్టీ మరింత బలపడేలా కృషి చేస్తూ, బిజెపి నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నిమ్మకాలను పలువురు బిజెపి నాయకులు స్వాగతిస్తూ వారికి అభినందనలు తెలిపారు.

## పొదిలిలో పిఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, మార్చి 8**

పొదిలిలో పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పిఆర్ టి యు కార్యాలయంలో ఈ వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. వేడుకలకు మండల విద్యాశాఖ అధికారిని టి. నాగలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమానికి ఆ సంఘం మహిళ విభాగపు అధ్యక్షురాలు టి. సుదర్శన కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో మహిళల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రోజా రాణి, అంగన్వాడి హెల్త్ అధికారులు శోభారాణి, రమాదేవి, పి ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు పి. రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం





**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 8**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని ఆదివారం కనిగిరి మండలంలోని మునుగోడు గ్రామంలో బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ మరియు రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు సూచనలతో ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు గంజి మనోజ్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రశిక్షణ మహా అభియాన్ కన్వీనర్ జె.డి. లక్ష్మీనారాయణ, కో-కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, పి.వి. కృష్ణారావు, షేక్ బాషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వందేమాతరం గేయంతో ప్రారంభమైంది. అనంతరం పార్టీ కార్యపద్ధతి, కార్య విస్తరణ, కార్యకర్తల పాత్ర వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జె.డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కో-కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ పార్టీ సైద్ధాంతిక పునాది, చరిత్ర మరియు పార్టీ వికాసం గురించి వివరించారు. అలాగే పి.వి. కృష్ణారావు మాట్లాడుతూ మన్ కీ బాత్, చేరువ, జనతా వారధి, మన ఊరు – మన జెండా వంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. తదుపరి షేక్ బాషా బీజేపీ నాయకులు కార్యకర్తలకు కార్యశాల రూపంలో శిక్షణ అందిస్తూ పార్టీ కార్యకలాపాలు గ్రామస్థాయిలో ఎలా విస్తరించాలో వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### -ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సతీమణి సౌజన్య

### -ఆటలపోటీలతో సరదాగా సాగిన కార్యక్రమం






**కందుకూరు పెన్ పవర్, మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా, కందుకూరు లోని టిడిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి, మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సౌజన్య మాట్లాడుతూ మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పథకాలను సద్వినియోగం చేసుకొని, మహిళలంతా వివిధ రంగాల్లో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే కి గెలుపులో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. రాబోయే 2029 ఎన్నికల్లో కూడా నాగేశ్వరరావు గెలుపుకు కృషి చేయాలని కోరారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలను శాసించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. రాజకీయ రంగంలో ఎదిగేందుకు చంద్రబాబు అనేక అవకాశాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలుగు మహిళల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించుకుని సందడిగా గడిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడ మౌనిక, ఘట్టమనేని అఖిల, ముళ్ళపాటి బుజ్జమ్మ, బత్తిన ఆదెమ్మ, అత్తంటి శ్రీలక్ష్మి, పలువురు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# రామాలయం పునర్నిర్మాణం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మార్చి 8;** శ్రీ కోదండ రామాలయనీ మరింత అభివృద్ధి పరిచి భక్తులకు సౌకర్యాలు కల్పించేలా నిర్మాణం చేపట్టనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఆదివారం బర్రింకలపాడు గ్రామంలో శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పాత ఆలయంలో ఉన్న స్వామివారి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో పక్కనే ఏర్పాటు చేసి తాత్కాలిక ఆలయంలో ప్రతిష్టించారు. గ్రామస్తులు అందరూ సహకరించి ఆలయ నిర్మాణం కి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, చిర్రి కృష్ణయ్య, సిరి రాంపండు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం

### పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.భాస్కర్,వినోద్ కుమార్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్,, మార్చి 8** :రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె. భాస్కర్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. నగరంలో పీ డీ ఎస్ యూ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుపతిరావు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పీజీ విద్యార్థుల రియంబర్స్మెంట్ కు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తానని ఇచ్చిన హామీ మర్చిపోయారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ .6400 కోట్లు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణ ఆపాలని, పిపిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాల హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సొంత భవనాలు ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యకు రాష్ట్ర బడ్జెట్లో కేవలం 0.77 శాతం మాత్రమే నిధులు కేటాయించి ఉన్నత విద్యను నిర్వీర్యం చేశారన్నారు. ఖాళీగా ఉన్న 4200 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కుటమీ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నాని, జిల్లా నాయకులు ఆర్ తిరుపతిరావు వి దుర్గాప్రసాద్ బి ప్రతాప్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 08.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదరణ సేవా సంస్థ అధ్యక్షురాలు అయిన షర్మిల ని సన్మానించారు .ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా శ్రీ వై.వి.సాయిబాబా మరియు సిబ్బంది పాల్గొన్నారు మరియు రీడర్స్ క్లబ్ సభ్యులు బాపయ్యశర్మ గారు మహిళలు అన్ని రంగాలలోనూ ముందు ఉంటున్నారని రాబోయే 2028 ఎన్నికల్లో మహిళ లే ముందుంటారని అన్నారు. సన్మాన గ్రహీత మల్లిపూడి షర్మిల మాట్లాడుతూ కార్మిక మహిళా దినోత్సవం అనేపదం నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా రూపాంతరం చెందింది కానీ సమానత్వం అనేది ఇంకా రాలేదని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడారు. పత్తి వీరాస్వామి; వి.జాన్ బాబు; ఏ జనార్దన్ రావు. ఏ రాజశేఖర్ .కె వి సత్య ప్రకాష్ .బాపూజీ .లావణ్య సూర్య తదితరులు పాల్గొన్నారు.

# చెత్త కుప్పలు తొలగించరూ..



**ఏలూరు మార్చి 8 పెన్‌పవర్ :** ఏలూరు నగర పాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ ఓహెచ్ఆర్ సమీపంలోని సుబ్రమ్మణ్యం కిరాణా కొట్టు రోడ్‌లో డ్రైనేజీలో చెత్త తోలగించి రోడ్ పోసి 3 నెలలు గడుస్తున్నా తొలగించక పోవడంతో చెత్త కుప్పలు అధికంగా ఉన్నాయి.దీంతో ఆటుగా ప్రయాణించే వాహన దారులు,పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.గాలికి వ్యర్థాలు ఒక్క సారిగా కొట్టుకు వచ్చి వాహనదారులపై పడుతున్నాయి.రాత్రి వేళల్లో చీకటి మాటున రహదారి కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.పరిసర ప్రాంతాల ప్రజలు ఆహార వ్యర్థాలు వ్యర్థాలపై సోస్తుండటంతో ఈ వ్యార్థాలను తినడానికి వచ్చిన శునకాలు వాహనదారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి.ఏలూరు నగర పాలక సంస్థ 18వ డివిజన్ సర్కిల్ కార్యాలయం ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేక పోవడంతో రాజీవ్ గృహ కల్పకాలనీలో డ్రైనేఈలలో మురుగు పారక, రహదారులుపై మొక్కలు మొలిచి ,పారిశుధ్య సమస్యలతోడివిజన్ ప్రజలు ఇబ్బందులకు గురవుతునానరు.నగరపాలక సంస్ద పారిశుధ్య విభాగం అధికారులు స్పంచించి చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్ద ఉన్నాతాధికారులను డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# నిబంధనలు పాటించని క్వారీ బూడిద లారీలు






**వై రామవరం, పెన్ పవర్, మార్చ్ 8 :** రహదారులపై లోడుతో వెళ్లే ప్రతి వాహనం నిబంధనలు పాటించకుండా అతి వేగంతో వెళ్లడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు మండలములో కొనసాగుతున్నాయి.

ఇసుక, ఇటుక, సీసీ బాండ్లు, క్వారీ మెటల్, క్వారీ బూడిద, లారీలు, ట్రాక్టర్లు ఏదైనా కానీ ధూళి చెలరేగకుండా ఉండే విధంగా టార్పలెన్ ను కప్పి ఉంచాలనే నియమ, నిబంధనలు ఉన్నాయని పలువురు అంటున్నారు. ఒక్కొక్కసారి లారీలు ట్రాక్టర్ల పై టార్పాలిన్ కప్పి ప్రయాణిస్తున్నారని, చాలా సందర్భాలలో బహిరంగంగానే అతివేగంతో ప్రయాణిస్తున్నాయని అంటున్నారు. వాహనాల వెనుక భాగంలో వెళ్లే ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో ఇసుక, బూడిద పడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొన్ని సందర్భాలలో ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వీటిపై స్పందించవలసిన అధికారులు పట్టించుకోకపోవడంతో నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు అతివేగంతో రహదారిపై ప్రయాణిస్తున్నాయని అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి లోడుతో వెళ్లే ప్రతి వాహనంపై ఖచ్చితంగా టార్పాలిన్ కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దశావతారాల మూర్తియే స్త్రీ మూర్తి



**టీ నర్సాపురం, పెన్ పవర్, మార్చి 8:**

ప్రకాష్ నగర్ లో బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఆధునిక మహిళ నేల నుండి ఆకాశానికి ఎదిగిందని, అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా మహిళలు రాణిస్తున్నారని అయినప్పటికీ ఇంకా స్త్రీలపై వివక్షత, లైంగిక దాడులు, వరకట్న వేధింపులు, పురుషాధిపత్యాలు కొనసాగుతూనే ఉన్నాయని వాటి నుండి స్త్రీలకు విముక్తి కలిగినరోజే స్త్రీలకు నిజమైన స్వాతంత్ర్యం, సమానత్వం వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, మల్లీశ్వరి లను సంఘం తరుపునసన్మానించారు. ఈ కార్యక్రమంలో భూక్యా పోతు రాజు, కుంజా కిరణ్, భరగడం రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క విజయం... ఎన్ని రికార్డులో!

- న్యూజిలాండ్‌పై 96 పరుగుల భారీ విజయంతో టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత్
- టీ20 చరిత్రలో వరుసగా రెండుసార్లు టైటిల్ గెలిచిన తొలి జట్టుగా రికార్డు
- సొంతగడ్డపై వరల్డ్ కప్ గెలిచిన మొదటి ఆతిథ్య దేశంగా టీమిండియా చరిత్ర
- మొత్తం మూడుసార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన ఏకైక జట్టుగా అవతరణ
- టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శనతో 8 మ్యాచ్‌లలో 7 విజయాలు నమోదు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ పోరులో టీమిండియా అద్భుత విజయాన్ని నమోదు చేసింది. టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో చిత్తుచేసిన భారత్, విశ్వవిజేతగా నిలిచింది. 2023లో ఇదే మైదానంలో ఎదురైన పరాజయాల తాలూకు చేదు జ్ఞాపకాలను చెరిపేస్తూ, లక్షలాది మంది అభిమానుల సాక్షిగా టీమిండియా విజయకేతనం ఎగురవేసింది. ఈ విజయంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం సంబరాలతో మార్మోగిపోయింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గానే కాకుండా, ఫేవరెట్‌గా బరిలోకి దిగి అంచనాలను నిజం చేసింది.

ఒకే విజయంతో మూడు రికార్డులు

ఈ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపు ద్వారా టీమిండియా ఒకేసారి మూడు అరుదైన మైలురాళ్లను అధిగమించింది.

**1. టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టు:**

టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఇప్పటివరకు ఏ జట్టూ వరుసగా రెండుసార్లు కప్పు గెలవలేదు. 2024లో ఛాంపియన్‌గా నిలిచిన భారత్, ఇప్పుడు 2026లో కూడా టైటిల్ గెలిచి, టైటిల్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి పురుషుల జట్టుగా రికార్డు సృష్టించింది. తద్వారా ఈ ఫార్మాట్‌లో తమకు తిరుగులేదని నిరూపించుకుంది.

**2. సొంతగడ్డపై గెలిచిన తొలి ఆతిథ్య జట్టు:**

టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఉన్న ఓ పెద్ద సెంటిమెంట్‌ను భారత్ బద్దలు కొట్టింది. 2007లో టోర్నీ ప్రారంభమైనప్పటి నుంచి ఏ ఆతిథ్య దేశం కూడా సొంతగడ్డపై కప్పు గెలవలేదు. దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, శ్రీలంక, ఆస్ట్రేలియా వంటి జట్లు ఆతిథ్యం ఇచ్చినా కప్పును ముద్దాడలేకపోయాయి. కానీ 10వ ఎడిషన్‌కు శ్రీలంకతో కలిసి ఆతిథ్యం ఇచ్చిన భారత్, సొంతగడ్డపై కప్పు గెలిచిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది.

**3. మూడుసార్లు విశ్వవిజేతగా:**

ఈ విజయంతో టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సార్లు వరల్డ్ కప్ గెలిచిన జట్టుగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. 2007లో ధోని సేన తొలి కప్పు గెలవగా, 2024లో రెండోసారి, ఇప్పుడు 2026లో మూడోసారి టైటిల్ సాధించి 'హ్యాట్రిక్' కొట్టింది. వెస్టిండీస్, ఇంగ్లండ్ చెరో రెండుసార్లు గెలవగా, భారత్ మూడు టైటిళ్లతో అందరికంటే ముందుంది.

**జైత్రయాత్ర సాగిందిలా...**

ఈ టోర్నీలో భారత జట్టు ప్రయాణం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మొత్తం 8 మ్యాచ్‌లలో 7 విజయాలు సాధించి తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించింది. ఫిబ్రవరి 7న ముంబైలోని వాంఖడే స్టేడియంలో అమెరికాపై 29 పరుగుల గెలుపుతో భారత్ తమ వేటను ప్రారంభించింది. అనంతరం ఫిబ్రవరి 12న ఢిల్లీలో నమీబియాను 93 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 61 పరుగుల భారీ విజయం సాధించి అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఆ తర్వాత అహ్మదాబాద్‌లో నెదర్లాండ్స్‌పై 17 పరుగుల తేడాతో గెలిచింది.

అయితే, ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లోనే దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్‌కు ఏకైక పరాజయం ఎదురైంది. కానీ ఈ ఓటమి నుంచి వెంటనే తేరుకున్న టీమిండియా, ఫిబ్రవరి 26న చెన్నైలో జింబాబ్వేపై 72 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మార్చి 1న కోల్‌కతాలో వెస్టిండీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. ఉత్కంఠభరితంగా సాగిన సెమీఫైనల్ పోరులో ఇంగ్లండ్‌పై 7 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది.

**అక్టోబర్ 2023 నుంచి తిరుగులేని ఫామ్**

టీమిండియా ఈ టోర్నీకి ముందు నుంచే అద్భుతమైన ఫామ్‌లో ఉంది. అక్టోబర్ 2023 నుంచి ఇప్పటివరకు ఆడిన గత 56 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఏకంగా 48 విజయాలు నమోదు చేయడం విశేషం. వరల్డ్ కప్‌కు ముందు న్యూజిలాండ్‌పై సిరీస్ గెలిచి పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగిన భారత్, ఫైనల్ పోరులో అదే జట్టును చిత్తుచేసి విశ్వవిజేతగా అవతరించింది. మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా, టీ20 క్రికెట్‌లో ఒక సామ్రాజ్యాన్ని స్థాపించిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.?

## చరిత్ర తిరగరాసిన భారత్.. టీ20 ఫార్మాట్‌లోనే

# తొలి జట్టుగా నయా రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్-2026 విశ్వవిజేతగా భారత్ నిలిచింది. 2026, మార్చి 8న గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచులో న్యూజిలాండ్?ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్.. ఆ తర్వాత బౌలింగ్?లో రాణించి ఫైనల్ పోరును ఏకపక్షంగా మార్చి వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్ కైవసం చేసుకుంది. ఓవరాల్?గా మూడుసార్లు (2007, 2024, 2026) టీ20 వరల్డ్ కప్?ను టీమిండియా ముద్దాడింది. ఈ విజయంతో టీమిండియా పలు రికార్డులు నమోదు చేసింది. టీ20 వరల్డ్ కప్?కు అతిథ్యం ఇచ్చి టైటిల్ గెలిచిన తొలి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. అలాగే.. వరుసగా రెండు సార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన జట్టుగా కూడా ఇండియా రేర్ ఫీట్ నెలకొల్పింది. గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచులో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోర్ చేసింది. సంజు శాంసన్ (89), అభిషేక్ శర్మ (52), ఇషాన్ కిషన్ (54) రాణించారు. చివర్లో శివమ్ దూబే 8 బంతుల్లో 26 రన్స్ చేసి మెరుపు ఫినింగ్ ఇచ్చాడు. న్యూజిలాండ్ బౌలర్లలో నీషమ్ 3 వికెట్లు సాధించాడు. మ్యాట్ హెన్రీ, రచిన్ రవీంద్ర చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 256 పరుగుల భారీ లక్ష్య ఛేధనకు దిగిన న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే చాపచుట్టేసింది. ఆది నుంచి భారత బౌలర్లు బెంబేలెత్తించడంతో ఏ దశలోనూ న్యూజిలాండ్ ఛేధన వైపు సాగలేదు. న్యూజిలాండ్ బ్యాటర్లలో ఓపెనర్ సీఫెర్ట్ ఒక్కడే హాఫ్ సెంచరీతో (52) ప్రతిఘటించాడు. కెప్టెన్ మిచెల్ శాంట్నర్ 43 పోరాడాడు. మిలిగిన బ్యాటర్లంతా చేతులేత్తేయడంతో వరల్డ్ కప్?కు అడుగు దూరంలోనే న్యూజిలాండ్ బోల్తా కొట్టింది.

## ఫైనల్ లో భారత్ గెలవలేదన్నారు.. కట్ చేస్తే టిటైల్ కొట్టేసింది..

**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శనతో ప్రపంచకప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఎన్నో అనుమానాలు, పాత రికార్డులు, అపోహలను పటాపంచలు చేస్తూ భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరగడంతో కొందరు అభిమానులు సందేహాలు వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో భారత్ గెలవలేదని, ఈసారి కూడా అదే జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాదు, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఇండియాకు అచ్చిరాదని కూడా అన్నారు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో న్యూజిలాండ్‌పై భారత్ విజయాలు చాలా తక్కువగా ఉన్నాయనే గత రికార్డులను కూడా పలువురు గుర్తు చేశారు. కానీ ఈసారి టీమిండియా ఆ అనుమానాలన్నింటినీ తుడిచిపెట్టింది. బ్యాటింగ్‌లో భారత బ్యాటర్లు దూకుడుగా ఆడి 255 పరుగుల భారీ స్కోర్ చేశారు. అనంతరం బౌలింగ్‌లో క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్టును ఒత్తిడిలోకి నెట్టారు. ఫీల్డింగ్‌లో కూడా అద్భుతమైన క్యాచులు, ఫీల్డింగ్‌తో మ్యాచ్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా ఆల్రౌండ్ షోతో రాణించిన టీమిండియా ఈ విజయంతో మరోసారి విశ్వవిజేతగా అవతరించింది. భారత్ వరుసగా రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది. 40 కోట్ల మంది భారతీయుల ఆశలను నిజం చేస్తూ సూర్యకుమార్ యాదవ్ సేన పొట్టికప్పును సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 96 పరుగుల తేడాతో

విజయం సాధించింది. అయితే టీమిండియా ఇప్పటి వరకు మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలో 2007లో టీ20 వరల్డ్ కప్ ని తొలిసారి గెలవగా.. అనంతరం 2024లో రోహిత్ శర్మ ఆధ్వర్యంలో రెండోసారి సొంతం చేసుకోగా.. 2026లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు మూడోసారి విశ్వవిజేతనగా అవతరించింది.


# 'ఉస్తాద్' సర్ప్రైజ్ టీజ్.. పెర్ఫెక్ట్ కమర్షియల్ బొమ్మలా ఉందే!

అనసూయ భరద్వాజ్ వైబింగ్ హైపై దృష్టి సారించింది



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి తాజాగా విడుదలైన సర్ప్రైజ్ గ్లింప్స్.. అందరినీ ఆకట్టుకుంటోంది. స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న ఆ కమర్షియల్ ఎంటర్టైనర్ ఉగాది కానుకగా మార్చి 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మేకర్స్ ట్రైలర్ కు ముందు చిన్న వీడియోను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి పెంచారు.

ట్రైలర్ టీజ్ పేరుతో విడుదలైన ఆ గ్లింప్స్ లో పవన్ కళ్యాణ్ మాస్ స్టైల్‌లో కనిపిస్తూ అభిమానులను అలరిస్తున్నారు. బ్యాక్ గ్రౌండ్‌లో భగవద్గీత శ్లోకాలు వినిపిస్తుండగా పవన్ చెప్పిన డైలాగ్ అభిమానులకు ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. “ఇందాక విన్నది భగవద్గీత.. ఇది భగత్ గీత.. దమ్మున్నోడు దాటొచ్చు” అంటూ ఆయన చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ గా ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు.సుమారు 43 సెకన్ల నిడివి ఉన్న ఉస్తాద్ భగత్ సింగ్ టీజ్‌లో పవన్ కళ్యాణ్ ను పలు లుక్స్ లో చూపించారు మేకర్స్. ముఖ్యంగా పోలీస్ ఆఫీసర్ గెటప్ లో ఆయన కనిపించడం ఆకట్టుకుంటోంది. లుంగీతో మాస్ స్టైల్, కౌబాయ్ క్యాప్ తో మరో స్టైలిష్ లుక్ లో కనిపిస్తూ ఆయన ఆకర్షించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాలో ఎక్కువ ఉండనున్నాయని మేకర్స్ హింట్ ఇచ్చారు.సినిమా పెర్ఫెక్ట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్నట్లు టీజ్ చూస్తే క్లియర్ గా తెలుస్తోంది. హరీష్ శంకర్ తన స్టైల్ కు తగ్గట్లుగా పంచ్ డైలాగులు, మాస్ ఎలిమెంట్స్ తో సినిమాను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది.




గతంలో పవన్ కళ్యాణ్ తో చేసిన గబ్బర్ సింగ్ విజయాన్ని గుర్తు చేసేలా.. మరోసారి అభిమానులను అలరించే విధంగా చిత్రం ఉండనుందని అర్థమవుతోంది. పవన్ కళ్యాణ్ స్టైలిష్ స్క్రీన్ ప్రెజెన్స్, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్, మాస్ డైలాగులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి చిన్న గ్లింప్స్ తో మేకర్స్ సినిమాపై అంచనాలు పెంచేశారని చెప్పాలి. ఇది కేవలం చిన్న గ్లింప్స్ మాత్రమేనని, త్వరలో విడుదలయ్యే ట్రైలర్ తో మరిన్ని హోప్స్ పెరుగుతాయని మేకర్స్ చెబుతున్నారు.ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. విడుదల తేదీ ముందుకు రావడంతో చిత్రబృందం పనులను వేగవంతం చేసింది. తాజాగా పవన్ కళ్యాణ్ డబ్బింగ్ ప్రారంభించారు. ట్రైలర్ టీజ్ కోసం ప్రత్యేకంగా ఆయనతో డబ్బింగ్ చెప్పించినట్లు తెలుస్తోంది. దేవిశ్రీప్రసాద్ పాటలు అందించగా, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కోసం తమన్ రంగంలోకి దిగారు..

తాజాగా విడుదలైన టీజ్ లో తమన్ ఇచ్చిన బీజీఎం వినిపించింది. టైటిల్ కార్డ్ లో తమన్ స్కోర్ అని ప్రత్యేకంగా ప్రస్తావించారు. చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. పార్థిబన్, కేఎస్ రవికుమార్, రావు రమేష్, రాంకీ, కేజీఎఫ్ అవినాష్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు.

సౌత్ స్టార్ కేథరిన్ త్రెసా స్టైలిష్ ఫోటోషూట్‌తో తలదాచుకుంది



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com